


ఎస్.గోవిందరాజులు

సీతని చూడడానికి రామచంద్ర పెళ్లిచూపులకి బయలుదేరాడు. రెండు రోజులముందు నుండి రామచంద్ర అద్దాన్ని వదలలేదు.

రామచంద్ర సిస్టరు సుభద్ర రామచంద్ర అవస్థనిచూసి ముసిముసి నవ్వులు నవ్వుకొంది.

ఆఖర్న టాక్సీ ఎక్కినతర్వాత కూడా ఏదో అనుమానంవచ్చి రామచంద్ర తిరిగి లోనికి వెళ్ళి అద్దంలో తన రూపుని ఒకసారి చూచుకొన్నాడు.

వంకీలు తిరిగిన నల్లని జుట్టు. పొడవుగా వున్న సైడ్‌లాక్సు. దట్టంగా మొహానికి లాక్టోకాలిమిన్ పట్టించడంవలన ముఖం గులాబి రంగులో గుభాళిస్తోంది. బాగా బెత్సువున్న బెల్‌బాటం టక్‌చేశాడు అద్దంలో ఏయాంగిల్లో నుంచి చూసినా నవనవలాడుతున్నట్లుగానే వుంది వయస్సు

సంతృప్తిగా, స్టైల్‌గా పెండ్లి చూపులకి తరలివెళ్ళాడు

సీతని చూశాడు రామచంద్ర బాగా కళ్ళు చిట్లించి మరీమరీ చూశాడు. తల వెంట్రుకలు నల్లగా తుమ్మెద రెక్కలవిపోలి నిగనిగలాడుతూ వున్నది బొడ్డుక్రిందాకాకుండా పైనా కాకుండా అన్నట్లు పసుపుకలరు నైలక్సుచీర

అదేరంగు జాకిట్టు వేసుకొనివుంది చెవులకి రింగులు అల్ట్రామోడ్రన్‌గా కాకుండా ఆధునికం బాగానే వుంది.

సీత బ్రదరు సుందరం వాళ్ళ సిస్టరుగూర్చి చాలచాల పొగుడుతూ చెప్పాడు

రామచంద్ర సిస్టరు సుభద్ర సుందరానికి ఏమీతీసిపోకుండా వాళ్ళ బ్రదరుగూర్చి ఘనంగానే కీర్తించింది

"మా సిస్టరుతో మాట్లాడాలంటే మాట్లాడండి తనకి హిందీ, ఇంగ్లీషు బాగా మాట్లాడడం వచ్చు హిందీ ప్రాథమిక పాస్ అయింది. మా సిస్టరు రచయిత్రి కూడా" అని ఒక బాంబును పేల్చాడు

"ఏపేటి కథలు వ్రాస్తారు ఆవిడ" కళ్ళు ఇంతచేసుకొని ఆశ్చర్యంగా అడిగింది సుభద్ర

"కాదండీ.... అవునండీ ...తను వ్రాసిన వ్యాసాలు. క్రొత్తరకం వంటలూ అన్నీ ఆంధ్రభూమిలో పడ్డాయండి మా సిస్టరు ఫొటో కూడా ఆంధ్రభూమిలో వేశారండి" సుందరం వాళ్ళ సిస్టరు ఫొటో పడ్డ ఆంధ్రభూమిని ఎవి డెమ్సకోసం తీసుకొచ్చాడు

"అయితే వంటలు బాగా వచ్చన్నమాట" సుభద్ర సంతోషంగా అడిగింది.

రామచంద్రకి ఆ ఫొటో వేసిన వంట చదివి తృప్తిపడ్డాడు.

ఫర్వాలేదు. వంటవచ్చు అని సంతోషపడ్డాడు.

మా బ్రదరు ఫొటో కూడా ఆంధ్రభూమిలో పడిందండి మా బ్రదరు రాసిన ఉత్తరానికి పది రూపాయలు బహుమతి కూడా వచ్చింది" అని చేతిలోవున్న పత్రిక సుభద్ర చూపింది

"కట్నానికి గుడ్‌బై" అన్నచోట ఫొటో వుంది ఆ ఫొటోలోవున్న మనిషికి యీ మనిషికి వయస్సులో చాలా తేడా వున్నటు వుంది.

"అయితే మీకు కట్నం వద్దన్నమాట" సుందరం సంతోషపడిపోతూ అన్నాడు.

"మాకు వద్దు. మీ పిల్ల పేరుమీదే బ్యాంకులో వేసుకోండి" తెలివిగా చెప్పింది సుభద్ర.

ఇలా కొంచెంసేపు ఆంధ్రభూమిలో పడుతున్న నవల తులసిగూర్చి. ఆంధ్రభూమిగూర్చి మాట్లాడుకొని యింటికొచ్చేశారు రామచంద్ర సుభద్రాను

ఇంటికి రాగానే రామచంద్ర "అవునే సుబ్బీ! అతనికి నలభై సంవత్సరాలకి దగర వున్నట్లు వుంది. మా సిస్టరు సిస్టరు అంటూ వున్నాడు. ఇంతకీ సిస్టరు అంటే అక్కనా. చెల్లెలా?" తన అనుమానాన్ని వెలిబుచ్చాడు.


"ఏమోగా అన్నయ్యా! నాకూ ఆ అనుమానం వచ్చింది సుమా! వెధవ యింగ్లీషుతో వచ్చిన చిక్కే యిది అయినా అడుగుదామా

చీకటిపడేకొద్దీ ఆ ఇరుకూ ఇబ్బంది ఎక్కువ కాసాగింది. పైగా రామచంద్రకి యింకా అవస్థగా వున్నది. తలమీద బాగా చెమటపట్టి చిత్తడి నేలలా తయారై మా దురదగా వున్నది ఆ బాధని ఏమని చెప్పుకోగలడు? ఇహ భరించలేక స్నానానికి వెళ్ళి వచ్చాడు రామచంద్ర.

అనుకుంటే తీరాచేసి అదేవ్రశ్న మనల్ని వేస్తారేమోనని భయంవేసి అడగలా" విసుక్కుంటూ అన్నది రామచంద్ర చెల్లెలు సుభద్ర.

ఇదే అనుమానం సీత తమ్ముడు సుందరానికి వచ్చింది.

"సీతక్కా! పెండ్లికొడుకు సిస్టరుకి దగ్గగ దగ్గర నలభై ఐదు వున్నట్లుంది. బ్రదరూ



బ్రదరూ అంటే అన్ననా? తమ్ముడునా?" అని అన్నాడు.

"ఎవ్వరైతేనేంలే? నాకు ముప్పై ఎనిమిది అయిపోయింది. నాకన్నా చిన్నవాడు కాదు. ఎంత వయస్సు వుంటే ఏంలే" నిర్లిప్తంగా అన్నది

విఘ్నేశ్వరుని దయవలన ఎటువంటి విఘ్నాలులేకుండా సీతా రామచంద్రుల పెండ్లి ఘనంగా జరిగింది.

ఇద్దరూ అదే వూరిలో వేరువేరు ఆఫీసుల్లో వుద్యోగస్థులే కావడం వలన రెండు ఆఫీసుల వాళ్ళూ బంధువులూ వచ్చేశారు.

ఇంటి సామానంతా చాలవరకూ కానుకల రూపంలో వచ్చేసింది.

పూర్వం పసిపిల్లల పెళ్ళిళ్ళు ఎంత సాధారణమో యీనాడు వయస్సు ముదిరినవారి వివాహాలు అంతే సాధారణం అయింది.

ముసలి సినిమా హీరోల పెళ్ళిళ్ళు సినిమాలలో చూసి చూసి ప్రజలు అటువంటి పెళ్ళిళ్ళకే అలవాటు పడిపోయారు. కాబట్టి సీతా—రామచంద్రుల వివాహం వింతగానీ విచిత్రంగానీ కాలేదు.

రామచంద్రకి సొంత యిల్లువుంది. కల్యాణ వస్త్రం నుండి కానుకలుగా వచ్చిన సామానులో రామచంద్ర సీతని తన యింటికే తీసుకొచ్చేడు.

రామచంద్ర చెల్లెలు సుభద్ర పిల్లల కాలేజీ పోతోందని తాను వచ్చి చాల రోజులైయిందని హడావుడిగా అటునుండే అటు వెళ్ళిపోయింది

సుందరం సెలవలు లేవని పారిపోయాడు

బంధుజనం వెంట వెళ్ళవలసిన అత్తగారి యింటికి భర్తతో ఒంటరిగా బయలుదేరి వెళ్ళింది సీత.

ఇద్దరికి క్రొత్తగా సంకోచంగా వున్నది. కాపురం క్రొత్తదే అయినా యిల్లు. యింటిలోని సామాను పాతదే.

సీత ఎదురుగా బాత్ రూములోకి వెళ్ళి హాయిగా స్నానం చేయడానికి రామచంద్రకి చాల సకోచంగా వున్నది.

చెమటలో తడిసి శరీరం వుప్పు వూటలో వూరుతున్నటు వున్నది. అయినా ధైర్యంచేసి స్నానం చేయలేకపోతున్నాడు

సీత అవస్థా అలానే వున్నది. పసుపు కుంకుమలతో తలంతా చిరాకుగా వున్నది తలస్నానంచేస్తే రిలక్సుగా వుంటుందనిపిస్తున్నది. కానీ.... చేస్తే ఎలా?

స్నానంచేస్తే మేకప్ చెరుగుతుంది.

చీకటిపడేకొద్దీ ఆ ఇరుకూ ఇబ్బంది ఎక్కువ కాసాగింది పైగా రామచంద్రకి యింకా అవస్థగా వున్నది. తలమీద బాగా చెమటపట్టి చిత్తడి నేలలా తయారై మాదురదగా వున్నది ఆ బాధని ఏమని చెప్పుకోగలడు?

ఇహ భరించలేక స్నానానికివెళ్ళి వచ్చాడు. భర్తనిచూసి బిత్తరపోబోయి తమాయించుకొంది సీత రామచంద్ర తలమీద నల్లటివుంగరాల జుట్టులేదు. నున్నటి బట్టతల వున్న నాలుగు వెంట్రుకలు తెల్లగా వున్నాయి.

సీత సంకోచాన్ని వదిలి ధైర్యంగా స్నానానికివెళ్ళి వచ్చింది సీతని చూసి రామచంద్ర చిన్నపోబోయి మామూలుగా అయిపోయాడు.

సీత సంకోచాన్ని వదిలి ధైర్యంగా స్నానానికి వెళ్ళి వచ్చింది సీతని చూసి రామచంద్ర చిన్నపోబోయి మామూలుగా అయిపోయాడు.

సీత తలంతా వెండితీగలు మిలమిలా మెరుస్తోంది.

ఒకరి మొఖం ఒకరు చూచుకొని ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుని వదిలి స్నేహంగా నవ్వుకొన్నారు.

రామచంద్ర అన్నాడు— "సీతా! నిన్ను మోసం చేస్తున్నానేమోనని చాల బాధపడ్డాను.



# మెజెస్టిక్®

ప్రెషర్ కుకర్‌లో మాత్రమే పదార్థం పొంగిపోయే అవకాశం ఇవ్వని గిన్నెలు ఉంటాయి.

వేసిన పదార్థం ఇకమీదట ఏమాత్రం పొంగదు. చుట్టు క్షుణ్ణంగా మూసి వుండే వైరు స్టాండువల్ల ఎంతో సదుపాయం కలుగజేయ బడింది. వండుకోవడానికి ఎక్కువ ఖాళీ స్థలం వుంటుంది. ఒక్కసారి క్రిందకు దింపడంగాని, పైకి లేవనెత్తిగాని చూస్తే, ఇతర ప్రెషర్ కుకర్లలో లేని ఎంతో అద్భుతం మీకు కనిపిస్తుంది. స్టెయిన్‌లెస్‌స్టీలు లేక అల్యూమినియం పాత్రలు-ఏవైనా మీరు ఎంచుకో వచ్చును.

- ఐ.ఎస్.ఐ. ప్రమాణాలకు సరిపోయే విధంగా వేయబడినవి.
- శాశ్వతంగా ఉండేందుకు ఒత్తిడికి లోనవనీ అకారం రూపొందించ బడింది.
- 4 నుండి 12.5 లీటర్ల పరిమాణాలలో 7 సైజులలో లభిస్తుంది.




మెజెస్టిక్®
ప్రెషర్ కుకర్
ఎంతో బాగా పనిచేస్తుంది-
చిరకాలం మన్నుతుంది.

ఆం.ప్ర. పంపిణీదారులు:
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్
తిలక్‌రోడ్, హైదరాబాదు, ఫోన్: 34819

ASSOCIATED 355T ME




**అనుకోలేదు**

పార్కులో జేరారు వాణి, వరహాల్రావు.

"మన పెళ్ళి ఇంత త్వరగా కుదిరిపోతుందని నేనెప్పుడూ అనుకోలేదు" అంది వాణి ఉత్సాహంగా

"నేనూ అంతే, కాని మీ నాన్న చౌకధర దుకాణం నడుపుతున్నాడని మొన్నే తెలిసింది మా నాన్నకి" అన్నాడు వరహాల్రావు

—పి జయప్రసాద్ (విజయవాడ)

కుటుంబానికి పెద్దవాడిని. పదిమంది చెల్లెళ్ళు తమ్ముళ్ళు అందరి మంచి చెడ్డలూ చూసేవరకూ పెండ్లిచేసుకోనని మా నాన్నకి ఆయన చివరిదశలో మాటయిచ్చాను. ఆ బాధ్యతలు తీరేసరికి యీ వయస్సు వచ్చింది అందరూ వారివారి సంసారాలతో హాయిగానే వున్నారు.

ఈ అన్న బాగోగులు ఎవ్వరికీ అవసరం లేకపోయింది. సందడిగావుండి ఒంటరిగా గడపడం అన్నది భయంకరంగా వున్నది

సీతా! మనిషి తోడు కోసం వివాహానికితల పడ్డాను ఎవరైనా మనకి తోడుగా ఒకగంట వుండగలరు. ఓపూట వుండగలరు. లేదా ఓ రోజు వుండగలరు. గానీ జీవితాంతం తోడు వుండేది జీవిత భాగస్వామి మాత్రమే.

పెండ్లి అనేది తోడు నీడ కోసమే అన్నారు పెద్దలు

నేను తోడుకోసమే చేసుకొన్నాను నన్ను మోసగాడి క్రింద భావించి అసహ్యించుకోకు సీతా" దీనంగా అన్నాడు

సీత తేలిగ్గా నిట్టూర్చి- "నా సంపాదనకి ఆశించే నాకూ వయస్సులో పెండ్లిచేయలేదు ఎవరి సంసారంలో వారు వున్నారు వదినలకి. మరిదిళ్ళకి చెల్లెళ్ళకి తమ్ముళ్ళకి అన్నలకి నా సంపాదన కావాలిగానీ నాకు రక్షణగా మాత్రం నిలవరు

నాకు నీడనిచ్చే ఆధారం కావాలి అందుకే ఆంధ్రభూమిలో కిట్నానికి గుడ్‌బై అని మీరు వ్రాసినప్పుడు స్వయంగా నేనే వ్రాసి పంపించాను.

"మీకు తోడు నాకు నీడ లభించింది" నెమ్మదిగా సంతోషంగా అంది

ఇదరూ కొన్ని సంవత్సరాల నుండి కలిసిమెలసి కాపురం చేసిన దంపతుల్లానే గడిపారు వాళ్ళ మొదటిరోజును.

ఎన్నిటిని ఆశపడినా చివరికి మనిషికోరేది తోడు నీడనే.

✻